## పాక్ ప్రధాని ప్రేమ పాఠాలు

ఇస్లామాబాద్: నూతన సంవత్సరం ప్రారంభ సమయంలో పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అన్వరుల్ హక్ కాకర్ (52) లవ్ గురువుగా మారారు. పలువురు అడిగిన సరదా ప్రశ్నలకు హుషారుగా సమాధానాలు చెప్పారు. 52 ఏండ్ల వయసులో ఉన్న పురుషుడు నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకోవచ్చు నా? అని అడిగినప్పుడు ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా చేసుకోవచ్చు. 82 ఏండ్ల వయసులోనైనా సరే! అని చెప్పారు. వేధించే అత్త దొరికితే ఏం చేయాలి? అని మరొకరు అడిగినప్పుడు.. 'క్రైసిస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేయాల్సిందే'అని చెప్పారు. చేతిలో డబ్బు లేకుండా ఎవరినైనా ఆకట్టుకోవాలంటే ఏం చేయాలనే ప్రశ్నకు.. తాను తన జీవితంలో ఎన్నడూ ఇతరులను ఆకట్టుకోవడానికి ప్రయత్నించలేదని, తన పట్ల చాలా మంది ఆకర్షితులయ్యారని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం పొందిన వ్యక్తి తన ప్రియురాలిని వదిలిపెట్టి వెళ్లాల్సి వస్తే ఏం చేయాలని అడగగా.. అత్యంత భావోద్వేగంతో సమాధానం చెప్పారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు ప్రకటన నం. 424/ DRM/W/GNT of 02.01.2024**

దిగువ తెలిపిన పనుల కొరకు 29-01-2024న 15.30 గంటల వరకు దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. **టెండరు ఐడి:** 2636 **Sr.DEN/DEN:** Co-Ord **పని వివరణ:** వేగ పరిమితుల సడలింపుకు GNT డివిజన్‌లో సాగ్స్‌లో స్టీల్ గర్డర్ వంతెనల ఎత్తు పెంచుట మరియు లాంగిట్యూడినల్ మరియు క్రాస్ లెవెల్స్ సర్దుబాటు చేయుట. **సుమారు విలువ:** రూ.1,37,29,187/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,18,700/-.

2. **టెండరు ఐడి:** 2637 **Sr.DEN/DEN:** West: **పని వివరణ: DEN/West/** సెక్షన్ పరిధిలో LCలకు అభివృద్ధి. **సుమారు విలువ:** రూ. 1,86,94,093/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,43,500/-.

3. **టెండరు ఐడి:** 2638 **Sr.DEN/DEN:** West **పని వివరణ:** ADEN/West/GNT అధికార పరిధిలో ఆక్రమణ ప్రదేశాలు మరియు ఆక్రమణలను నివారించుటకు రైల్వే సరిహద్దు వద్ద ప్రహరీ గోడకు మరమ్మతులు. **సుమారు విలువ:** రూ. 99,83,319/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,99,700/-.

4. **టెండరు ఐడి:** 2639 **Sr.DEN/DEN:** West **పని వివరణ:** గుంటూరు-కృష్ణ కెనాల్ నుండి గుంటూరు స్టేషన్ వరకు కొత్త పైపులైన్-ఫేజ్-IV పని. ప్రస్తుతమున్న కృష్ణ వంతెన (వెస్ట్) పొడవునా కొత్త పైపులైన్ వేయుట మరియు ఇతర అనుబంధ పనులు. **సుమారు విలువ:** రూ. 3,01,75,770/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 3,00,900/-.

1. ఇ-బిడ్లు ఆన్‌లైన్ దాఖలు కొరకు చివరి తేదీ: 29-01-2024న 15.30 గంటల వరకు. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్: www.ireps.gov.inకు లాగాన్ కాగలరు.
2. ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్: www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్),గుంటూరు**

PUB0009

**No:B/SG.Tender Notice/ 19/2023-24 DT: 03.1.2024**

దిగువ పని కొరకు 24-01-2024న 15.30 గం.వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. **టెండరు ప్రకటన నం.** SCR-BZA-SNT-E19-OT 23-24 తేది: 03-01-2024. **పని పేరు:** ELS/BZA వద్ద అవసరమైన Wi-Fi సదుపాయంతో కొత్త రానున్న ఎలక్ట్రానిక్ ల్యాబ్ E5 సెక్షన్ & E8 సెక్షన్‌కు రైల్‌నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేయుట. **బయానా:** రూ. 41300/-, **మొత్తం:** రూ. 20,66,587.00, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **CTB:** రూ. లేదు

**ముగింపు తేదీ మరియు సమయం:** సమయం: 15.30గం. తేదీ: 24-01-2024

కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: www.ireps.gov.in దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు.

**డివిజినల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ**

PUB0010

**ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/43/PA/OT/ 2022-23 Dt.02.01.2024**

దిగువ ఇవ్వబడిన పని కొరకు 24-01-2024న 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1. **ఇ-టెండరు నం.** etender No. C/E.29/Elec/M/SC/43/PA/OT/2023-24 etender No. E-M-SC-43-OT-2023-24. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్-అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌కు సంబంధించి వివిధ స్టేషన్లు వద్ద ప్యాసింజర్ లిఫ్ట్‌లు సరఫరా మరియు స్థాపన (మొత్తం 12 నెం.లు) (ZN, YDD, MDR, PDPL, ZB & BMT స్టేషన్ల వద్ద ఒక్కొక్క దానికి 2 నెం.లు) **టెండరు విలువ:** రూ. 34902134.00, **బయానా:** రూ. 324500.00 **CTF:** రూ. 0.00, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M), సికింద్రాబాద్**

PUB0011

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన No. LX235210C Dt:02/01/2024**

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

1. **టెండరు నం:** LX235210C, **పనుల వివరణ:** టర్న్‌కీ ప్రాతిపదికపై ప్రత్యేకమైన యాక్సెసరీస్‌తో 500 cfm సామర్థ్యం గల ఎలక్ట్రిక్ రోటరీ ఎయిర్ కంప్రెసర్ యొక్క సరఫరా, స్థాపన & పని చేయించుట మరియు సివిల్ ఫౌండేషన్ పని. **పరిమాణం:** 2 నం.లు, **పూర్తిచేయు కాలం:** 90 రోజులు, **సుమారు విలువ:** రూ. 54,00,000/-, **బయానా:** రూ. 1,08,000/-.

2. **టెండరు నం:** LX235210C, **పనుల వివరణ:** ఐదు సంవత్సరాల కాలానికి సమగ్ర AMC వ్యయం. ప్రతీ సంవత్సరం రేటు కోట్ చేయాలి. **పరిమాణం:** 2 నం.లు, **పూర్తిచేయు కాలం:** 5 సంవత్సరాలు, **సుమారు విలువ:** రూ. 5 సంవత్సరాలపాటు ప్రతీ సంవత్సరం టెండరు దారుచే కోట్ చేయబడుతుంది.

**ముగింపు తేది:** 22-01-2024న 14.30 గంటల వరకు.

**సీనియర్ డివిజనల్ మెటీరియల్ మేనేజర్, నాందేడ్**

PUB0012 A0008

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**


# అర్చకుడికి ఆలయం!

- తాటికొండలో నేడు ఆవిష్కరణ
- రాముడి సేవలో 52 ఏండ్లు తరించిన రంగాచార్యులు
- గ్రామస్థుల కోరిక మేరకు ఆలయ నిర్మాణం

తాటికొండలోని ఆలయంలో ఏర్పాటుచేసిన రంగాచార్యుల విగ్రహం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 3: ఐదు దశాబ్దాలపాటు శ్రీరాముడికి సేవ చేస్తూ, గ్రామస్థుల తలలో నాలుకలా మెలిగిన అర్చకుడు చనిపోతే అతడినే దైవంగా భావించి ఏకంగా గుడినే కట్టించారు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామస్థులు. అంతటి కీర్తి సంపాదించుకున్న ఆ అర్చకుడి పేరు సౌమిత్రి రంగాచార్యులు. అర్చకుడిగా, పురోహితుడిగా, వైద్యుడిగా ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఆయన 52 ఏండ్లపాటు గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామికి సేవలు చేశారు. తండ్రి లక్ష్మణాచార్యుల మరణం తర్వాత 14 ఏండ్ల వయసులోనే అర్చకుడిగా మారిన ఆయన నిరుడు జనవరి 23న మరణించే వరకు స్వామి వారి సేవలోనే గడిపారు. గతంలో ఓసారి అనివార్య కారణాల వల్ల రంగాచార్యుల కుటుంబం హైదరాబాద్‌కు వెళ్లిపోయింది. ఆ తర్వాత గ్రామంలోని రాముడికి పూజలు లేకపోవడం, స్థానికంగా రోజూ ఏదో ఒక కీడు జరుగుతుండటంతో గ్రామస్థులు హైదరాబాద్ వెళ్లి రంగాచార్యుల కుటుంబానికి మొరపెట్టుకోవడంతో తిరిగి ఆయన గ్రామానికి చేరుకున్నారు. ఆయన రాకతో గ్రామానికి పట్టిన కీడు తొలగిపోవడంతో సంతోషించారు. గ్రామస్థులు ఆయనను కంటికి రెప్పలా చూసుకున్నారు. రంగాచార్యులు తమ మధ్య లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్న గ్రామస్థుల కోరిక మేరకు ఆయన కుమారులు లక్ష్మణాచార్యులు, రామాచార్యులు తండ్రికి గుడి కట్టించారు. గురువారం రంగాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామం లో వేడుకలా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

### విగ్రహాల చోరీతో కన్నీరు

13 ఏండ్ల క్రితం ఆలయంలోని రూ.2 కోట్ల విలువైన సీతారామలక్ష్మణుడి విగ్రహాలు చోరీకి గురైతే ఇకపై తాను ఎవరిని కొలవాలంటూ రంగాచార్యులు కన్నీరు పెట్టుకున్నారు. కొన్ని రోజులపాటు మనిషి కాలేకపోయారు. ఆరు నెలల తర్వాత విగ్రహాలను దొంగిలించిన వారు సమీపంలోని పొలంలో పడేస్తే వాటిని తిరిగి ప్రతిష్ఠించారు.

– కృష్ణకుమారి (రంగాచార్యుల సతీమణి)

### ప్రజల కోరిక మేరకే ఆలయం

ఐదు దశాబ్దాలపాటు నాన్నగారు శ్రీరాముడి సేవలో తరించారు. గ్రామం నుంచి హైదరాబాద్‌కు మారిపోయినా గ్రామస్థులు వచ్చి అభ్యర్థించడంతో తిరిగి గ్రామానికి వెళ్లాం. శ్రీరాముడికి సేవలు చేస్తూనే నాన్న కాలం చేశారు. ప్రజల కోరిక మేరకు ఆయన జ్ఞాపకార్థం దేవాలయ భూమిలోనే ఆలయం నిర్మించాం.

– లక్ష్మణాచార్యులు (రంగాచార్యుల పెద్ద కుమారుడు)

### కులమతాలను పట్టించుకునేవారు కాదు

మా గ్రామంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకుడిగా, గ్రామంలో పురోహితుడిగా, వైద్యుడిగా రంగాచార్యులు ఎన్నో సేవలు అందించారు. ఆయన కుల, మతాలను పట్టించుకునేవారు కాదు. తమ కష్టాలను దేవుడికి చెప్పుకోవడానికి వచ్చిన భక్తుల కష్టాలు తెలుసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. ఏటా శ్రీరామ నవమి వేడుకలకు భక్తుల నుంచి విరాళాలు సేకరించి ఘనంగా నిర్వహించేవారు. అందుకే గ్రామ ప్రజల మనస్సులో ఆయన నిలిచిపోయారు.

– అక్కనపల్లి వెంకటయ్య, తాటికొండ

## విద్యా - ఉద్యోగ సమాచారం

### 12 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు

- ఇంటర్ కాలేజీలకు 13వ తేదీ నుంచి

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవును విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. ఈ నెల 12 నుంచి 17 వరకు ఆరు రోజులు బదులకు సెలవులు ఇచ్చారు. తిరిగి స్కూళ్లు 18న ప్రారంభమవుతాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నీ ఈ సెలవులను విధిగా పాటించాలని అధికారులు ఆదేశించారు. 29 నుంచి విద్యార్థులకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్-4 పరీక్షలను నిర్వహిస్తారు. జనవరి 13న రెండో శనివారం కాగా, 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగలున్నాయి. జూనియర్ కాలేజీలకు మాత్రం ఈ నెల 13 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీలన్నీ దీనిని పాటించాలని అధికారులు ఆదేశించారు. ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 22 నుంచి 29 వరకు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు.

### బిట్స్ హైదరాబాద్ డైరెక్టర్‌గా సౌమ్యా ముఖర్జీ

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సౌమ్యా ముఖర్జీ నియమితులయ్యారు. ఇదివరకు క్యాంపస్ డైరెక్టర్‌గా ఉన్న జీ సుందర్ నుంచి బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సౌమ్యా ముఖర్జీ ఐఐటీ బాంబేలో బయోమెడికల్ ఇంజినీరింగ్, బయో ఇంజినీరింగ్ విభాగాల్లో సేవలందించారు. నార్త్ కరోలినా వర్సిటీ నుంచి పీహెచ్‌డీ, ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి బీటెక్‌ను పూర్తిచేశారు. ఇప్పటివరకు డైరెక్టర్‌గా ఉన్న జీ సుందర్ ఇకనుంచి ఆఫ్ క్యాంపస్ ప్రోగ్రామ్స్ అండ్ ఇండస్ట్రీ ఎంగేజ్‌మెంట్ డైరెక్టర్‌గా కొనసాగుతారని బిట్స్ వర్గాలు వెల్లడించాయి.

### 8 వరకు టెన్త్ పరీక్ష ఫీజు గడువు

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): పదోతరగతి పరీక్ష ఫీజు చెల్లింపునకు అధికారులు మరో అవకాశం ఇచ్చారు. రూ.500 ఆలస్య రుసుముతో ఈనెల 8 వరకు గడువు ఇచ్చారు. మార్చి 18నుంచి ఏప్రిల్ 2వరకు జరగనున్న వార్షిక పరీక్షల కోసం ఇప్పటికే 5.03 లక్షల మంది ఫీజు చెల్లించారు.

### 'ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టైమ్‌స్కేల్ ఇప్పించండి'

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి, మినిమం టైమ్‌స్కేల్ ఇప్పించాలని తెలంగాణ సమగ్ర సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం నేతలు బుధవారం మంత్రి ధనసరి అనసూయ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి, ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, అధికార ప్రతినిధి పడాల రవీందర్, మాధవ్, నాగార్జున, రాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.

### 'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి'

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్‌యూపీపీ టీఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీ జగదీశ్, ప్రధానకార్యదర్శి ఎస్ నర్సింలు బుధవారం సచివాలయంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధించే అవకాశం కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని, 6 నుంచి 8 తరగతులకు 9 పీరియడ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. భాషావాచకాల్లో పాఠాల సంఖ్యను 12 నుంచి 9కి కుదించాలని, ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని కోరారు.

### భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులివ్వాలి : ఎస్ఎల్‌టీఏ

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి టెన్త్ వరకు బోధిస్తున్న భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా (ఎస్ఏ) పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు బుధవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని రకాలుగా వివక్ష ఎదుర్కొంటున్న భాషాపండితులకు న్యాయం చేయాలని కోరారు.

### ఎన్నికల గౌరవ వేతనం చెల్లించండి: ట్రెసా

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) ప్రతినిధులు తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ల ప్రతిపాదనల ప్రకారం అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే గౌతమ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి నజీమ్‌ఖాన్, మునీర్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల అధ్యక్షులు రమణ్‌రెడ్డి, వకీల్, డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, సభ్యులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన వీఆర్ఏలకు వేతనాలు

హైదరాబాద్, జనవరి 3(నమస్తే తెలంగాణ): పదోన్నతిపొంది వివిధ శాఖల్లోకి సర్దుబాటు జరిగిన 15,560మంది వీఆర్ఏలకు వేతనాలు చెల్లించాలని కలెక్టర్లకు రెవెన్యూ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అర్హతలకు తగ్గట్టుగా జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, గ్రేడ్ సర్వీసెస్ వేతనాలు చెల్లించాలని పేర్కొన్నది. ఐదు నెలల వేతలు తీరనున్నాయని వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు.

# ఇస్రో చైర్మన్ సోమనాథ్‌కు గౌరవ డాక్టరేట్

- రేపు జేఎన్‌టీయూ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నట్టు వీసీ వెల్లడి
- 54 మందికి బంగారు పతకాలు, 142 మందికి పీహెచ్‌డీలు
- హాజరుకానున్న గవర్నర్ తమిళిసై

వర్సిటీ ఆడిటోరియంలో మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 3 (నమస్తే తెలంగాణ): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్‌కు జేఎన్‌టీయూ హైదరాబాద్ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈ నెల 5న జరగనున్న 12వ స్నాతకోత్సవంలో దీనిని ఆయన అందుకోనున్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లపై బుధవారం యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా 54 మం దికి బంగారు పతకాలు, 142 మందికి పీహెచ్‌డీ ప ట్టాలు, 88,226 మందికి డిగ్రీ పట్టాలు అందించనున్నట్టు చెప్పారు. పూర్వ విద్యార్థుల నిధులతో యూనివర్సిటీలో గోల్డెన్ జూబ్లీహాల్ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ యూఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 183 కంపెనీలు ఒప్పందం చేసుకోగా, 22,300 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించినట్టు చెప్పారు.

**జేఎన్‌టీయూలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్**

ఫిబ్రవరిలో నిర్వహించ తలపెట్టిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు జేఎన్‌టీయూ ఆతిథ్యం ఇవ్వబోతున్నట్టు ప్రొఫెసర్ నరసింహారెడ్డి తెలిపారు. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్‌హుస్సేన్, యూనివర్సిటీ హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# బీటెక్‌లో కొత్తగా స్పేస్ టెక్నాలజీ

- దేశంలోనే తొలిసారి జేఎన్‌టీయూలో ఏర్పాటు
- రూ.60 కోట్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఇస్రో నుంచి మానవ వనరులు, సాంకేతికత

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 3 (నమస్తే తెలంగాణ): జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో తొలిసారి స్పేస్ టెక్నాలజీలో బీటెక్ కోర్సు అందుబాటులోకి రాబోతున్నది. యూనివర్సిటీ క్యాంపస్‌లో స్పేస్ టెక్నాలజీకి సంబంధించి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం ఇస్రో, సైన్స్ అండ్ టెక్నాలజీ, రాష్ట్ర ప్రభుత్వ సహకారం అర్థించాలని జేఎన్‌టీయూ భావిస్తున్నది. యూనివర్సిటీ ఆవరణలోనే స్పేస్ టెక్నాలజీకి సంబంధించి ప్లానెటోరియాన్ని కూడా నిర్మించాలని యోచిస్తున్నట్టు సమాచారం. ఈ విభాగం కోసం మొత్తంగా రూ.60 కోట్ల వరకు అవసరమవుతాయని భావిస్తున్న వర్సిటీ అధికారులు రూ. 50 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్టు తెలిసింది. మిగతా రూ.10 కోట్లను సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డీఎస్‌టీ) నుంచి పొందే ప్రయత్నం చేస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నుంచి మానవ వనరులతోపాటు సాంకేతికతకు సంబంధించి సాయం పొందేందుకు పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోబోతున్నట్టు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి తెలిపారు.

**యువతకు బంగారు భవిష్యత్తు**

జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో స్పేస్ టెక్నాలజీలో బీటెక్ కోర్సు అందుబాటులోకి వస్తే ఇంజినీరింగ్ విద్యార్థులకు అది వరంగా మారుతుంది. ఇస్రో వంటి అంతరిక్ష సంస్థలలో ఉద్యోగాలు పొంది తమ కలను నెరవేర్చుకునేందుకు ఈ కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ విభాగం ఏర్పాటుపై త్వరలోనే మరింత స్పష్టత వస్తుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ తెలిపారు.

## ప్రాణం తీసిన అనుమానం

- వ్యక్తిపై దాడి చేస్తుండగా అడ్డుకున్న తల్లిపై గొడ్డలివేటు • అక్కడికక్కడే మృతి

మహదేవపూర్, జనవరి 3: భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు యత్నించగా అడ్డుకోబోయిన తల్లిపై గొడ్డలి వేటుపడటంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలో బుధవారం చోటుచేసుకున్నది. అంబట్‌పల్లికి చెందిన నరసింహస్వామి.. తన భార్యతో అదే గ్రామానికి చెందిన నల్ల అవినాశ్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా అవినాశ్‌ను అంతమొందించాలని నరసింహస్వామి పథకం వేసుకుని అతని ఇంటికెళ్లాడు. అక్కడ అవినాశ్‌పై దాడిచేయబోతుండగా.. అడ్డుకోబోయిన అతని తల్లి నల్ల పద్మ (45)పై గొడ్డలి వేటుపడింది. తీవ్రంగా గాయపడిన పద్మను స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సీఐ కిరణ్ కుమార్, ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## మహిళ సెల్‌కు అసభ్య వీడియోలు

- గద్వాల ఎస్పీకి ఫిర్యాదు.. కేసు నమోదు

గద్వాల అర్బన్, జనవరి 3 : ఓ మహిళ సెల్‌కు అసభ్య వీడియోలు పంపిన ఇద్దరు వ్యక్తులపై బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కేసు నమోదైంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన అనిల్ అతడి స్నేహితుడు వద్ద ఉన్న బైక్‌ను నెలన్నర కిందట తీసుకొని వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. తర్వాత బైక్‌ను సంఘటన స్థలం నుంచి అనిల్ స్నేహితులు నవీన్, వేణు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకొన్న యజమాని తన బైక్ ఇవ్వాలని పదే పదే కోరగా.. తమ వద్ద లేదని బుకాయించారు. ఎన్నిసార్లు వారికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. చివరకు తన భార్య మొబైల్ నుంచి ఫోన్ చేసేవాడు. భర్త ఇంట్లో లేని సమయంలో సదరు వ్యక్తులు ఆమెతో ఫోన్‌లో అసభ్యంగా మాట్లాడటంతోపాటు అశ్లీల వీడియోలు పంపుతూ వేధింపులకు గురిచేశారు. ఈ విషయాన్ని సదరు మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో బుధవారం ఎస్పీ రితిరాజ్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు గద్వాల టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కేసును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి చేస్తున్నట్టు బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

## గోద్రా తరహా అల్లర్లు జరగొచ్చు

- కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్సీ వ్యాఖ్య

బెంగళూరు: అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం వేళ కాంగ్రెస్ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్ మాట్లాడుతూ.. 2002లో గుజరాత్‌లోని గోద్రాలో జరిగినట్టుగానే ఇప్పుడు కర్ణాటకలోనూ దుర్ఘటన జరిగే అవకాశం ఉన్నదన్నారు. రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా దుర్ఘటన జరగవచ్చన్నారు. గుజరాత్‌లోని గోద్రాలో ఈ సమయంలోనే కరసేవకులు ప్రయాణిస్తున్న రైలును తగులబెట్టారని, అందువల్ల కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అయోధ్యకు వెళ్లాలనుకునేవారి కోసం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

**హిందూదేశంగా మారితే పాక్, అఫ్ఘాన్ గతే..**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర మాట్లాడుతూ, ఇండియా హిందూ దేశమైతే, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లా మారుతుందని, నియంతృత్వ ప్రభుత్వాలు రాజ్యమేలుతాయన్నారు.

## భార్యను కాపురానికి పంపడం లేదని..

- అత్తను హత్యచేసిన అల్లుడు
- అడ్డొచ్చిన భార్య గొంతు కోసి పరార్

పటాన్‌చెరు, జనవరి 3: భార్యను కాపురానికి పంపడంలేదన్న కోపంతో ఓ అల్లుడు అత్తను హత్య చేశాడు. అడ్డొచ్చిన భార్య గొంతు కోయగా దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన సాయిబాబాకు సత్యవతితో కొన్నేండ్ల క్రితం వివాహమైంది. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో సత్యవతి ఇస్నాపూర్‌లోని పద్మరావునగర్‌లో గల పుట్టింటికి వెళ్లింది. భార్యాభర్తల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పెద్దలు పంచాయితీ నిర్వహించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. అయినా సత్యవతి కాపురానికి రాకపోవడంతో సాయిబాబా ఆగ్రహం తో రగిలిపోయాడు. బుధవారం రాత్రి ఇస్నాపూర్ వచ్చి కత్తితో అత్తపై దాడికి దిగాడు. అడ్డొచ్చిన భార్య గొంతు కోశాడు. అత్త ఘట నా స్థలంలోనే మృతి చెందింది. భార్య సత్యవతి బయటకు పరిగెత్తడంతో స్థానికులు గ్రహించి సాయిబాబా వెంటపడ్డారు. నిందితుడు పరారై పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్టు సమాచారం. తీవ్రంగా గాయపడిన సత్యవతిని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పటాన్‌చెరు సీఐ లాలూనాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మే 10 నుంచి టీఎస్ ఎంసెట్

- ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా తేదీల ప్రకటన
- ఈ వారంలో ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లు విడుదల

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ) : టీఎస్ ఎంసెట్ (ఇంజినీరింగ్, ఫార్మసీ)పరీక్షలను మే 10 నుంచి నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఒకట్రెండు రోజుల్లో ఎంసెట్ పరీక్షాతేదీలను అధికారికంగా ప్రకటించనున్నారు. రెండు రోజులపాటు నాలుగు సెషన్లు అగ్రికల్చర్ అండ్ మెడికల్ విభాగానికి, మూడు రోజులు ఆరు సెషన్లలో ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహిస్తారు. ఎంసెట్‌కు ముందు లేదా వెనుక బీటెక్‌లో ల్యాటరల్ ఎంట్రీకోసం ఈసెట్ నిర్వహిస్తారు. ఒకేరోజున రెండు లేదా మూడు సెషన్లలో ఈసెట్ ఎగ్జామ్ ఉంటుంది. ఎంసెట్‌తో పాటు ఈసెట్, ఎడ్‌సెట్, ఐసెట్, లాసెట్ ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను ఈ వారంలో విడుదల చేసే అవకాశాలున్నాయి. అన్ని పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించనుండటంతో ఆయా తేదీల్లో మరో పరీక్ష జరగకుండా చూడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో టీసీఎస్ ప్రతినిధులతో చర్చించి, పలు జాగ్రత్తలు తీసుకొని ఆయా పరీక్షల తేదీలను ఖరారు చేసినట్టు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

**సంప్రదాయానికి భిన్నంగా**

గత సంప్రదాయాలకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఏటా ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు ఆసక్తిచూపే వర్సిటీలకు ఉన్నత విద్యామండలి లేఖలు రాస్తుంది. ఈ లేఖలకు వర్సిటీలు స్పందించి, కన్వీనర్లను నియమిస్తాయి. తర్వాత కొంత కాలానికి ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను విడుదల చేస్తాయి. కానీ ఈ ఏడాది ఉన్నత విద్యామండలికి పూర్తిస్థాయి చైర్మన్ లేకపోవడవంతో ప్రస్తుతం ఎంసెట్ సహా పలు ప్రవేశ పరీక్షల షెడ్యూళ్లను ముందుగానే ప్రకటిస్తున్నారు. జేఈఈ మెయిన్ రెండోవిడతను ఏప్రిల్ 1 నుంచి 15, జేఈఈ అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్ మే 26న, నీట్ (యూజీ) పరీక్షను మే 5న నిర్వహిస్తారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పరిస్థితులెలా ఉంటాయోనన్న ఆందోళన అధికారులను వెన్నాడుతున్నది. విద్యార్థుల్లో సహజంగా ఉండే టెన్షన్‌ను దూరం చేసేందుకు ముందుగా పరీక్షాతేదీలను ప్రకటిస్తారు. ఆ తర్వాత సెట్స్‌ను నిర్వహించే వర్సిటీలు... కన్వీనర్లను ఖరారు చేసే అవకాశం ఉన్నది.

## 'వ్యూహం' సినిమాపై 8న విచారణ

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): వ్యూహం సినిమా విడుదలకు సెన్సార్ బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్‌లోని అంశాలను మరోసారి పరిశీలించి తగు ఉత్తర్వులు జారీ చేయాలని సింగిల్ బెంచ్ జడ్జిని బుధవారం హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది. ముందుగా నిర్ణయించిన తేదీ (ఈ నెల 11)కి బదులు ఈ నెల 8న వ్యాజ్యాన్ని విచారించాలని తెలిపింది. ఆలోగా సినిమా విడుదలకు సర్టిఫికెట్ జారీ రికార్డులను సమర్పించాలని సెన్సార్ బోర్డును ఆదేశించింది.

**దేవి** 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 6.15PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.00,7.45PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 1.10PM
PVR సెంట్రల్ - పంజాగుట్ట 1.20,7.25PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.50PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.20,7.55,11.00
PVR గలేరియా -పంజాగుట్ట 1.50,7.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20,10.45PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.40,7.15PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.15,10.40PM
PVR ATRIUM - గచ్చిబౌలి 12.30,10.30PM
PVR ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 3.55PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 9.10,4.20PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.10PM
Cinépolis డి.యస్.ఎల్ - ఉప్పల్ 1.00,3.30PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.50PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.30,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.10,7.35,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.25,10.30PM
INOX సత్యనెక్లస్ - కూకట్‌గూడ 1.00,7.25,10.40PM
INOX అశోక - వై.జంక్షన్ 1.15,10.40PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.20,8.00
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 3.25PM
మీరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 3.25PM
మీరజ్ ఎ/సి - చందానగర్ 7.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20PM
ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 4.45PM
AMR ఎఎంఆర్ -మౌలాలి 1.00,8.00PM
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 4.25PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,7.35PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.20,10.30
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.30,7.25PM
GPR జిపిఆర్ -కూకట్‌పల్లి 4.20PM
సినీప్లానెట్ - కొంపల్లి 7.40PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.00,10.15PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.45PM
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 7.50
జెపి ఎ/సి - చందానగర్ 1.20,10.35PM

పివిఆర్‌యస్2 - వరంగల్ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం | శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ | పివిఆర్ జెపి ఎ/సి - ఆర్మూర్ | విట్రోస్ కాంప్లెక్స్ - మిర్యాలగూడ
వినోద 70 ఎ/సి - ఖమ్మం | ఎడివి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్ | SVC మల్టీప్లెక్స్ - గద్వాల్ | వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ
SVC ప్రతిమ - కరీంనగర్ | SVC జెమిని - మంచిర్యాల | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ASIAN ముక్త శ్రీనివాస - కరీంనగర్ | ఏషియన్ వెంకటేశ్వర - సిద్దిపేట్ | బాలాజీ ఎ/సి - జగిత్యాల
USHA గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | ప్రియా 35 ఎ/సి - కామారెడ్డి | కృష్ణకళామందిర్ - జనగాం